## బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు

**• పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్, డిసెంబర్ 1 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తనకు సహకారం అందించి, పార్టీ గెలుపు కోసం మూడు నెలల పాటు పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ప్రజలకు తప్పక సేవలు అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 1 : ఉప్పల్‌లోని జెట్ట కిశోర్ నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప పడి పూజలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాల ధారులు, బీఆర్ఎస్ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ గెలువాలని ఏడుపాయలలో పూజలు



ఏడుపాయల అమ్మవారికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్, డిసెంబర్ 1 : బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని మెదక్‌లోని ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పిట్టల నరేశ్ ముదిరాజ్, నాయకులు కల్వల సంతోష్, పీ. సురేశ్, ఆకాశ్, నరేశ్ ప్రజాపతి, పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షుడు సీతారాజుయాదవ్, నవీన్ రెడ్డి, డివిజన్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నరేశ్ ప్రజాపతి, వినోద్‌కుమార్, శంకర్‌చారి, సురేశ్ ముదిరాజ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

మల్లాపూర్, డిసెంబర్ 1 : బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ఆ పార్టీ మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో చేసిన సేవా కార్యక్రమాలతో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేశారని పేర్కొన్నారు. ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## చర్లపల్లిలో స్వీట్ల పంపిణీ




చర్లపల్లి, డిసెంబర్ 1: ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. చిన్న చర్లపల్లిలోని అంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపొందాలని ఆయన పలువురు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న చర్లపల్లి, చక్రీపురం చౌరస్తాలో బాణాసంచా కాల్చి ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు.

# మల్కాజిగిరిలో కారు జోరు.. తగ్గేదేలే!

**• ఎగ్జిట్ పోల్స్ 'ఫాల్స్' అంటున్న ఓటర్లు..**

**• 53.99 శాతం పోలింగ్ నమోదు**

**• గతంలో కంటే గ్రాఫ్ తగ్గిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు**



మల్కాజిగిరి, డిసెంబర్ 1: మల్కాజిగిరి నియోజకవర్గంలో కారు జోరు.. తగ్గేదే లేదంటున్నారు ఓటర్లు.. ఎగ్జిట్ పోల్స్ ఫాల్స్ అంటూ మరికొందరు మండిపడుతున్నారు. గురువారం సాయంత్రం 5గంటల తర్వాత కొందరు ఓటర్లు ఓటు వేస్తుండగానే కొన్ని మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ అంటు హడావుడి చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మల్కాజిగిరి నియోజకవర్గంలో మొత్తం 4,89,043 ఓటర్లు ఉండగా పురుషులు 2,46,754, మహిళలు 2,42,278, ఇతరులు 11మంది ఉన్నారు. 429 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయగా ఎన్నికల్లో 53.99 శాతంగా పోలింగ్ నమోదైంది.

**గత ఎన్నికల వివరాలు**

మల్కాజిగిరి నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో మొత్తం ఓటర్లు.. 3,93,679 ఉండగా, 2,09,499 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 528, నోటాకు 3,391 ఓట్లు పడ్డాయి. కాగా ఎన్నికల్లో మైనంపల్లి హన్మంతరావు(టీఆర్ఎస్) 1,14,149 ఓట్లతో గెలుపొందారు. రామచందర్‌రావు(బీజేపీ)కు 40,451, కే దిలీప్‌కుమార్ (టీజేఎస్)కు 34,219కు ఓట్లు వచ్చాయి.

ఇదిలా ఉంటే ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 2018 లో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు సీఎం కేసీఆర్‌ను చూసి టీఆర్ఎస్ పార్టీకి 73,698 ఓట్ల మెజారిటీ అందించారు. ప్రస్తుత ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ ప్రభావం 35వేల ఓట్లకు మించవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. గురువారం జరిగిన ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ పార్టీతో పోటీ పడలేక పోయాయని వారు అంచనా వేస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయి. ప్రతి పక్షాల అంచనాకు మించి బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ వస్తుందని ఓటర్లు అసక్తితో ఎదురు చూస్తున్నారు.

# దౌర్జన్యాలు చేస్తే ఊరుకోం..

**• బీఆర్ఎస్ సీనియర్ నేత కరమ్‌చంద్**

**• ఎమ్మెల్యే మైనంపల్లి, ఆయన అనుచరుల దాడి హేయం**

**• అనుచిత వ్యాఖ్యల పట్ల ఖండన • అట్రాసిటీ కేసు నమోదుకు డిమాండ్**



నేరేడ్‌మెట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత కరమ్‌చంద్, నాయకులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 1 : మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తమపై అకారణంగా దాడి చేశారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరమ్‌చంద్ అన్నారు. శుక్రవారం ఆయన నేరేడ్‌మెట్‌లో విలేకరుల సమావేశంలో మట్లాడుతూ తాను ఎంతోమంది మంత్రులు, ఎమ్మెల్యేలను చూశాం కానీ.. మైనంపల్లిలా దౌర్జన్యం, గూండాయిజం చేసే ఎమ్మెల్యేను చూడలేదన్నారు. గురువారం పోలింగ్ సందర్భంగా యాప్రాల్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారంలో ఉన్న తనపై మైనంపల్లితోపాటు ఆయన అనుచరులు మూకుమ్మడిగా కర్రలతో దాడి చేసి, గాయపరిచారని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. 'అరవ కొడుకుల్లారా' అంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. నంబర్లు లేని వాహనాల్లో వచ్చి దాడి చేయడం హేయనీయమని, ఆ వాహనాలను సీజ్ చేయాలని కోరారు. 'అమెరికా వెళ్లానని చెబుతావు...చదువుకున్న వాడిగా చెప్పుకుంటావు.. ఇదే నా సంస్కారం' అని కరమ్‌చంద్ విమర్శించారు. పదిమంది గూండాలను వెంటపెట్టుకొని దౌర్జన్యాలు చేస్తానంటే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో మైనంపల్లితోపాటు బోనగిరి ఆనంద్, తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జీకే హన్మంత రావు, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో 51.35 శాతం పోలింగ్

ఉప్పల్, నవంబర్ 1 : ఉప్పల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. విజయంపై ప్రధాన పార్టీల నాయకులు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీల విజయావకాశాలను ఒకసారి పరిశీలిస్తే గతం నుంచి బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గంలో బలంగా ఉన్నది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ యాభైశాతం ఓట్లు పొందగా, కార్పొరేటర్ ఎన్నికల్లో పదింటికి 9 స్థానాలు గెలిచింది. 2020లోనూ 6 స్థానాల్లో విజయం సాధించింది. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 5,29,416 ఓటర్లు ఉండగా, వీరిలో 2,75,229 మంది పురుషులు, 2,54,147 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. థర్డ్‌జెండర్ 40 ఓట్లు ఉన్నాయి. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ 51.35 శాతంగా నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

**ఉప్పల్ అసెంబ్లీకి మూడుసార్లు ఎన్నికలు**

ఉప్పల్ నియోజకవర్గంలో 2009, 2014, 2018లో ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు పోటీపడ్డారు. 2009లో మాత్రం పీఆర్పీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, 2014లో బీజేపీ, టీడీపీ మిత్రపక్షాల అభ్యర్థి గెలుపొందారు. 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం సాధించారు. మూడు ప్రధాన పార్టీలకు ఉప్పల్ ఓటర్లు అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం 2023లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు పోటీ పడగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే విజయావకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు.

## విద్యార్థిని ఆత్మహత్య

కాచిగూడ,డిసెంబర్ 1: మనస్తాపంతో రైలు కిందపడి ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. ఈదీబజార్, తలప్‌కట్ట మహ్మద్‌నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సలీం కుమార్తె ఉమేరసబీన్(19) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నది. కొన్ని నెలలుగా సబీన్ ఆరోగ్యం బాగాలేదు. దవాఖానల చుట్టూ తిరిగినప్పటికీ నయం కాలేదు. శుక్రవారం మనస్తాపంతో ఆమె యాకుత్‌పుర– ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల నడుమ గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఉమేర సబీన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

## కార్తిక మాసం పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, డిసెంబర్ 1 : చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తిక మాసం పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శుక్రవారం శివాలయంలో ఉదయం 7గంటలకు మహాన్యాస పూర్వక ఏకవారం రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ బాసాని పద్మ కార్యక్రమాలను పరిశీలించారు.

**శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో..**

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో కార్తిక మాస మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం పార్వతీ సమేత క్షీరలింగేశ్వర స్వామి వారికి పలు పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ పి.లక్ష్మారెడ్డి కార్యక్రమాలను పరిశీలించారు.

# హెచ్ఐవీ బాధితులు జాగ్రత్తలు పాటించాలి



రామంతాపూర్ ప్రభుత్వ హోమియో కళాశాలలో బాధితులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ లింగరాజు

రామంతాపూర్, డిసెంబర్ 1 : రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు ఎయిడ్స్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలడానికి క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అనుసరించాలన్నారు. ఎయిడ్స్ బారిన పడిన వారు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అల్లోపతి మందులతో పాటు హోమియో మందులతో జబ్బును తగ్గించుకోవచ్చునన్నారు. రోగులకు కావాల్సిన పరీక్షలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రియాంక, గీత, విమల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు


**TO WHOMSOEVER IT MAY CONCERN**

My client Sri. L. Sivaramakrishna, S/o. Sri. L. Adinarayana Murty, had purchased Flat No. G-1 in Ground Floor, admeasuring 950 sft including common areas in the building known as "Eshwari Homes" constructed on premises bearing No. 40-8/6 (Old) 40-59 (new) on Plot No. 14, in Sy. Nos. 361/1 (Part) and 361/2 (Part), situate at Sai Deluxe Colony, Moula-Ali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District under Sale Deed bearing document No. 2221/2004 regd. in SRO, Malkajgiri and he was misplaced the 8th page of the original document bearing No. 2221/2004 and now he had applied for loan with SBI. Those who have found the same may approach the undersigned within 7 days from the date of publication of this notice else, it will be treated as undisputed and he would proceed with the bank for loan.

K. Santosh Kumar - Advocate
APIIC Colony, ECIL, Hyderabad.
Ph: +91 8332839999